

ఆసిఫాబాద్ : బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులతో అభ్యర్థి కోవలక్ష్మి



వాంకిడి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రెబ్బెన : కొత్తగూడ లో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రెబ్బెన: రోళ్ల పహాడ్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కోవ లక్ష్మి

# ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధిచేస్తా

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి
- మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు



రెబ్బెన: కొత్త పులికుంట గ్రామంలో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి

రెబ్బెన, నవంబర్ 13: ప్రజలందరూ పెద్ద ఎత్తున ఆదరించి బీఆర్ఎస్‌ని భారీ మోజార్టీతో గెలిపిస్తే అందుబాటులో ఉండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. మండలంలోని తక్కలపల్లి, రోళ్ల పహాడ్, కొత్త పులికుంట, కొత్తగూడ, జెండాగూడ, వట్టివాగు కాలనీలలో ఆదివారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రజలు అడుగు అడుగునా బ్రహ్మరథం పట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ సర్కారు, సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలు, గెలిచిన తర్వాత అమలు చేసే పథకాల గురించి వివరించారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలో అమలైన పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిపై ప్రజలతో విస్తృతంగా చర్చించారు. పలు గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని పథకాలు అమలు చేస్తున్నరని, బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలతోనే బీఆర్ఎస్ మూడోసారి గెలిచి ఆధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రోళ్ల పహాడ్ గ్రామంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పలు గ్రామాల్లో ప్రజలు శాలువాలతో ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కోలావార్ సేవా సంఘం, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచ య్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీ పీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్ కుమార్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు చెన్న సోమ శేఖర్, వైస్‌ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, తక్కలపల్లి ఎంపీటీసీ సంగం శ్రీనివాస్, సర్పంచ్‌లు బుర్స పోశమల్లు, హన్మక్క, ఉపసర్పంచ్‌లు కొడిపె వెంకటేశ్, మహేందర్, మాజీ జడ్పీటీసీ అజ్మీర బాబురావు, మాజీ సర్పంచ్ మడే చిన్నయ్య, రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు కుందారపు శంకరమ్మ, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, తక్కలపల్లి గ్రామాధ్యక్షుడు పుప్పాల శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు మంజిలి గుండయ్య, ఎర్గటి సుధాకర్, వోల్వోజి వెంకటే శంచారి, పల్లె రాజేశ్వర్‌రావు, పందిర్ల మధునయ్య, బోమ్మినేని శ్రీధర్, జుమ్మిడి ఆనందరావు, దుర్గం భరద్వాజ్, అన్నపూర్ణ మురళీగౌడ్, భుజంగరావు, ఉబెదుల్లా, మన్యం పద్మ, కుసుమ విజయలతో పాటు పలువురు పాల్గొన్నారు.

**• కోవ లక్ష్మితోనే అభివృద్ధి సాధ్యం**

రెబ్బెన, నవంబర్ 13: ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపిస్తేనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి, గోలేటి గ్రామ సర్పంచ్ పోటు సుమలతలు అన్నారు. మండలంలోని గోలేటి గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మోజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

**• కారు గుర్తుకు ప్రచారం చేయాలి**

ఆసిఫాబాద్, నవంబర్13 : ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి కోరారు. ఆదివారం రాత్రి తన నివాసంలో జిల్లా కేంద్రానికి చెందిన మైనార్టీ నాయకులు,యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కోవలక్ష్మి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారని, అందులో భాగంగానే మైనార్టీ గురుకులాలు, రూ.1 లక్ష రుణం, షాదీముబారక్ పథకం, పండుగలకు తోఫాలను అందిస్తున్నదని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా మైనార్టీల సంక్షేమం గురించి పట్టించుకోలేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ షేబ్బీర్, ఇమ్రాన్, తాజ్, షేబ్బీర్, గౌస్‌పాషా, మహేబూబ్, షకీల్, జూవేద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్ విస్తృత ప్రచారం**

వాంకిడి,నవంబర్ 13: బీజేపీ,కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ ఆంధ్రోళ్ల పెత్తనమేనని, కాంగ్రెస్ అంటున్నట్లు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఎట్ల సరిపోతదో చెప్పాలని, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, జడ్పీటీసీ అజయ్‌కుమార్, సర్పంచ్ బండేతూకారం డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో హనుమాన్ మందిర్,అర్జుగూడ, రామ్ నగర్, బెస్తవాడ, బండే వాడలలో బీఆర్ఎస్ నాయకులతో కలసి గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ప్రజల మధ్య ఉండి అభివృద్ధి చేసే బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వాంకిడి సర్పంచ్ బండే తుకారాం, సింగిల్ విండో చైర్మన్ జాబోరే పెంటయ్యా, పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ చారి, మైనార్టీ యువజన నాయకులు షేక్ అహ్మద్, ఆశాం, ఎంగలి రాకేశ్ కుమార్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**• కాంగ్రెస్, బీజేపీలను చిత్తుగా ఓడించాలి**

జైనూర్ నవంబర్ 13 : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీలను చిత్తుగా ఓడించాలని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని భుసిమెట్ట, రాసిమెట్ట, జామ్ని, పవర్‌గూడ, పొలాస, రావుజీగూడ తదితర గ్రామాల్లో సోమవారం ఆమె పార్టీ జిల్లా నాయకులు మర్సకోల సరస్వతి, బుర్సా పోచయ్య, తదితరులతో కలిసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇందులో భాగంగా ఆడబిడ్డలు ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని శాలువాల తో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోవ లక్ష్మి మాట్లాడుతూ గడిచిన 9 సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. ఇవేకాకుండా రాబోయే రోజుల్లో కూడా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం మ్యానిఫెస్టో రూ పొందించిందన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదరావ్, కోఆప్షన్ సభ్యుడు అబ్బుతాలిబ్,ఫ్యాక్స్ చైర్మన్ కోడప హన్నుపటేల్, కేంద్రె శివాజి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్ లాల్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు మడావి భీంరావ్,ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కుమ్ర భగ్వంత్ రావ్, సర్పంచ్‌లు మెస్రం రాహుల్ గేడాం లక్ష్మణ్, జామ్ని యువ నాయకులు సతీశ్ ముండే, ఉపసర్పంచ్ సామాధాన్ డొంగ్రే,పవన్ జన్నావార్,సిర్పూర్(యు) వైస్‌ఎంపీపీ ఆత్రం ప్రకాశ్ హైదర్ ఉన్నారు.

**• కాంగ్రెస్ దొంగలను తరిమేయాలి**

కెరమెరి, నవంబర్ 13: కాంగ్రెస్ దొంగలను గ్రామాల్లోకి రానివ్వకుండా తరిమేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో డోలు వాయిద్యాల మధ్య వారంతపు సంతలో నాయకులు సరస్వతి, బుర్స పోచయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర నాయకుడి నుంచి ప్రతి గ్రామ కార్యకర్తలు బాధ్యతగా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించి చెప్పాలన్నారు. ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూస్తామని ప్రజలు మరోసారి తనకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి, వైస్ ఎంపీపీ అబూల్ కలాం, రైతుబంధు మండలాధ్యక్షుడు కేంద్రే బాలా జీ, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు కుమ్రం నాణేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు షేక్ యూనుస్, మడవి రఘునాథ్, వెంకటేశ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ ఖుత్బొద్దీన్, పార్టీ మండలాధ్యక్షుడు రాథోడ్ ఉత్తం నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**• స్వరాష్ట్రంలోనే ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు..**

లింగాపూర్,నవంబర్ 13: దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసులకు సముచిత స్థానంతో పాటు ప్రత్యేక గుర్తింపు కల్పించిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నదాంపూర్ గ్రామంలో ఎంపీపీ అడె సవిత, వైస్‌ఎంపీపీ అడె ఆత్మరాం నాయక్‌తో కలిసి సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్రం ఏర్పాటైన తర్వాతే ఆదివాసీ సమాజానికి ప్రత్యేక గుర్తింపు కలిగిందన్నారు. ఆదివాసీ సంస్కృతి,సంప్రదాయాలకు,దండారి,గుస్సాడీ పండుగలకు ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు. ముఖ్యంగా ఆదివాసీ జిల్లా పేరును ఆదివాసీ పోరాట యోధుడు కుమ్రంభీం పేరుమీద ఆసిఫాబాద్ జిల్లాకు నామకరణం చేసిందన్నారు. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగాయని వివరించారు. మన సమాజం అభివృద్ధి కావాలంటే ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ చిరంజీవి, కోఆప్షన్ సభ్యుడు షేక్ సలీం, సోషల్ మీడియా కన్వీనర్ జాటోత్ రహుల్, బీఆర్ఎస్ నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**• ఆదుకున్న ప్రభుత్వాన్ని మర్చిపోవద్దు**

సిర్పూర్(యు) నవంబరు 13 : ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మకుండా ఆదుకున్న ప్రభుత్వని మర్చిపోవద్దని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగ్వంత్‌రావ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో కారుగుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ దుకాణాల్లోకి వెళ్లి ఎమ్మెల్యేగా కోనప్పను గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఆయన వెంట మాజీ సర్పంచు ఆత్రం ప్రకాశ్, నాయకులు అర్క నాగోరావ్, సుభాశ్ ఆదిల్ తదితరులు ఉన్నారు.



జైనూర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి స్వాగతం పలుకుతున్న గుస్సాడీలు



లింగాపూర్ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనిల్ కుమార్



సిర్పూర్(యు) : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగ్వంత్‌రావ్,నాయకులు



జైనూర్: జామ్నిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి